**తల్లి అయిన స్త్రీ మళ్ళీ పెళ్ళి చేసుకోవడం తటస్థపడితే, తనకు భర్త కావాలనుకుంటుందా? తన పాపకు తండ్రి కావాలనుకుంటుందా?**

**అందంగా వున్న గులాబీని సొంతం చేసికోవాలని కొయ్యబోతే వేలు లోనికి లోతుగా ముల్లు దిగినట్లు ఆ విషయమే నన్ను పదిరోజులుగా బాధపెడుతోంది. ఇంత బండోడితనం కూడా యెప్పుడూలేదు నాలో. ఆలోచిస్తూ కూచోడం అంటేనే మంట.**

చిన్న వయసులోనే యింత పెద్ద ఫర్మ్‌కి మేనేజర్‌ని కాగలిగానంటే తాత్సారం చేయకుండా సత్వర నిర్ణయాలు తీసుకునే శక్తి నాలో వుండటమే నని నా నమ్మకం. నా యీశక్తికిఅప్పుడప్పుడూ గర్వపడుతుంటాను కూడా.

ఈ ఒక్క విషయంలోనూ యెటూ ఓ నిర్ణయానికి ఎందుకు రాలేకపోతున్నానో నాకర్థం కావడంలేదు. అలా అని సమస్య మరీ కొత్తదా అంటే అదీకాదు. సుమారు పదేళ్ళ కిందట మంచి వుద్యోగంలో సెటిలయింతరువాత యింట్లో అందరూ పెళ్ళిచేసుకొమ్మని గొడవ చేస్తే బలవంతం మీద రెండు సంబంధాలు వరసగా చూడాల్సొచ్చింది. రెండు సంబంధాలూ వంక పెట్టడానికి వీలు లేనటువంటివే. అందుచేత రెండింటిలో యేది నిర్ణయించుకోవాలో ముందు తెలియలేదు. కాని ఓ రోజు తీరిగ్గా కూర్చుని ఆలోచించి కొంచెంకట్నం తక్కువైనా అందంగావున్న సుమిత్రను చేసుకుంటేనే బావుంటుందని అభిప్రాయపడటమూ, పెద్దల అంగీకారంతో పెళ్ళి జరిగిపోవడమూ తొందరగా జరిగిపోయాయి, నా నిర్ణయానికి యెప్పుడూ చింతించలేదు. పెళ్లైన కొత్తలో ఆ విషయం మాటల మధ్యలో సుమిత్రకు చెప్పినపుడు ఆ కళ్ళల్లో మెరిసిన కాంతి యిప్పటికీ గుర్తుంది. నేను సుమిత్రను ప్రేమించినట్టే సుమిత్ర కూడ నన్ను ప్రేమించింది. ఎన్నో సుఖాలందించుకుంటూ యెనిమిదేళ్ళు యెంతో తృప్తిగా గడిపేక కేన్సర్‌కి బలై సుమిత్ర నన్ను వొంటరివాడిని చేసి యిద్దరు పిల్లల్నీ అప్పగించిపోతే, నేను బ్రతకలేననుకున్నాను.

కానీ యెంత విచిత్రం? మరచిపోలేననుకున్న సుమిత్ర జ్ఞాపకాలు రెండేళ్ళలోనే తెరమరుగున పడిపోయాయి. పాత గాయం మిగిల్చిన మచ్చలాగ అప్పుడప్పుడూ గుర్తురావడం తప్పితే మనసు మీద వాటి ప్రభావం యేమీ లేదనే చెప్పాలి. ఎంతెంత గాయాల్నికూడ కాలమనే మందు యింత తొందరగా మాన్పుతుందని యిప్పటిగ్గాని తెలియలేదు.

ఎవరికైనా చెబితే నవ్వుతారేమో కూడా. ఇప్పుడు సుమిత్ర స్థానంలో సంధ్యను కోరుకోడమే కాకుండా సంధ్య లేకపోతే జీవితానికి వెలుగే లేదేమో నన్పిస్తుంది. మరి సంధ్యను నాదాన్ని చేసుకోడానికి అడ్డేమిటి? ఏమీలేదనే అనుకున్నాను నిన్న మొన్నటివరకూ. కానీ యిప్పుడు యిద్దరిమధ్య పెద్ద అగాధం ఏర్పడింది. కాదు, అది కొత్తగా ఏర్పడలేదు. ముందునుంచే వున్నా నేను ఆలస్యంగా గమనించేను. ప్రయత్నిస్తే అగాధం దాటగలనేమో కాని మనసులో ఏ మూలో దాటలేనేమోనన్న భయం పీడిస్తోంది.

పోనీ సంధ్య ఆలోచనలు మనసులోనుంచి తుడిచేద్దామంటే.... తుడిచేసి యేం చెయ్యాలి? సుమిత్రపోయాక పిల్లల్ని అత్తగారిదగ్గర పెట్టేను. ఆర్నెల్లక్రితం కూతురిమీద బెంగతో ఆవిడా యీలోకాన్నొదిలిపోయింది. ఇప్పుడు పిల్లలు చెల్లెలు దగ్గర వుంటున్నారు. వాళ్ళదగ్గరా, వీళ్ళదగ్గరా యెంత కాలమని వుంచేది? వాళ్ళకోసమైనా ఓ తోడు వెతుక్కోవాలి. వెదకక్కర్లేదు. నేను వూఁ! అంటే పిల్లనివ్వడానికి తయారుగా బోల్డంతమంది వున్నారని నారాయణ మామయ్య యింటికొచ్చినప్పుడల్లా యీ రెండేళ్ళుగా చెబుతూనే వున్నాడు.

"నీ వయసేం మించిపోయిందిరా? ముప్ఫైఆరు దాటి ముప్ఫయ్యేడులో అడుగుపెట్టేవు. అంతేనా! ఈ రోజుల్లో నీ వయసులో పెళ్ళి గురించి మొదటిసారిగా ఆలోచించడం మొదలుపెడుతున్న వాళ్ళెంతమందిని చూపించమంటావ్? అందానికి తక్కువా, ఆరోగ్యానికి తక్కువా? దర్జాగా నెలకు రెండువేలు పైన సంపాదించుకుంటున్నావ్. పెళ్ళిచేసుకున్నాక నీతోపాటే ఆ అమ్మాయిని కూడా కారుల్లోనూ, విమానాల్లోనూ తిప్పుతావు. మీ అత్తయ్యకే కనుక పిల్లని కనే అదృష్టముంటే యిప్పుడైనా మించిపోయింది లేదు. దాన్ని పెంచి నీకివ్వమంటే నా కభ్యంతరం ఏమీ వుండదు" అంటాడు మామయ్య.

మావయ్య చెప్పినదాంట్లో కొంత సత్యముంది. కాని రెండో పెళ్ళికి అందునా యిద్దరు పిల్లలకు తల్లికావడానికి యెవరు యిష్టపడతారు? అదీకాక మావయ్య తీసికొచ్చిన సంబంధాల తాలూకు అమ్మాయిలు నాకంటే పన్నెండు పదమూడేళ్ళు చిన్నవాళ్ళు. ఎన్నో కలలతో, కోరికలతో జీవితాన్ని సుఖమయం చేసుకోవాలనుకునే అమ్మాయిని రెండోపెళ్ళి చేసుకుని అన్నివిధాలా సుఖపెట్టలేనేమోననే పిరికితనమే భయపెడ్తోంది.

ఆల్టర్నేటివ్ లేకే సంధ్యను కోరుకుంటున్నానా? కాదని మనసు చెబుతోంది. సంవత్సరం క్రితం ప్రమోషన్ మీద యిక్కడకు ట్రాన్స్‌ఫరై వొచ్చింతరువాత సెక్షనాఫీసర్ సంధ్యను చూశాక ఆమె అందానికి, ప్రవర్తనకు ముగ్ధున్నయ్యాను. భర్తపోయి నాలుగేళ్ళుగా వొంటరి జీవితాన్ని గడుపుతూందని తెలియదు. కారణం ఆమె బొట్టు పెట్టుకోవడం మానలేదు. ఆవిడ భర్త అదృష్టానికి అప్పుడప్పుడూ ఈర్ష్య కలిగేది కూడా. ఆఫీసులో ఆమె యెవరితోనూ యెక్కువ మాట్లాడకపోయినా ముభావంగా కూడా వుండేదికాదు. సెక్షన్‌లో వర్క్ పెండింగ్ లేకుండా చేయించేది. మిగిలిన లేడీస్ స్టాఫ్ గురించి అప్పుడప్పుడూ వినకూడని కామెంట్స్ తన చెవినపడ్డా సంధ్య గురించి యెవరూ చెడుగా అనుకోవడం తెలీదు.


ఆమె భర్త యాక్సిడెంట్‌లో పోయి వొంటరిగా వుంటోందన్న విషయం తెలిసిన తరువాత యెందుకో మనసులో చాల హాయి ఫీలయ్యాను. అప్పటినుంచే ఆమెతో స్నేహం పెంచుకోడానికి ప్రయత్నం మొదలుపెట్టేను.

పని వున్నా లేకపోయినా ఆమెను మేనేజర్ రూమ్‌లోకి పిలిపించి ఆఫీస్ మేటర్స్ డిస్కస్ చేస్తున్నట్టు అవీ యివీ మాట్లాడుతూ చనువు పెంచుకున్నాను. ఎప్పుడూ ఆమెనే పిలిపిస్తే యెవరైనా లేనిపోని పుకార్లు లేవతీస్తారేమోనని మిగిలిన సెక్షనాఫీసర్సుని కూడా పిలిపించి జాగ్రత్త పడాల్సొచ్చేది.

జీవితాన్ని పూర్తిగా అనుభవించక ముందే విధిచేత వంచించబడ్డాం కాబట్టి మేం యిద్దరం కలసి క్రొత్త జీవితాన్ని ప్రారంభిస్తే—ఒకసారి రాసి చెరిపేసిన పలకల్లాంటివి కనుక మా జీవితాలు — యెవరూ గిల్టీ కాన్షస్‌తో బాధపడాల్సిన అవసరం రాదేమోనని అభిప్రాయం. నా అభిప్రాయం యెలా వ్యక్తం చేయాలో తెలియలేదు. ఆమెకు అభ్యంతరం యెందుకుంటుంది? అయినా ముందుగా ఆమె ఆలోచన తెలుసుకుంటేనే కాని నేను బయటపడదల్చుకోలేదు.

ఒకసారి స్టాఫ్ అంతా యెరేంజ్ చేసుకున్న పిక్నిక్‌లో సంధ్యతోపాటు వొచ్చిన ఆరేళ్ళపాపను చూసేక కాని తెలియలేదు, ఆమెకు ఆరేళ్ళ కూతురుందని. తన చిన్న కూతురు శాంతికంటె ఓ సంవత్సరం పెద్దదుంటుందేమో! పాప యెంతో ముద్దొస్తున్నా తనకుమాత్రం ఆ రోజంతా కడుపులో దేవినట్టే వుంది. ఎంతో సరదాగా గడుపుదామనుకున్న ఆ రోజు చిత్రహింస అనుభవించేను. అక్కడ యెక్కువసేపు వుండలేక పనుందంటూ కారుమీద వొచ్చేసేను.

ఇంటికొచ్చాక ఆలోచనలతో బెడ్ మీద యెంతసేపు పడుకున్నానో నాకే తెలియదు. ఒకటే ఆలోచన. సంధ్య వొప్పుకున్నా సంధ్య కూతురికి నేను తండ్రి కాగలనా? నా పిల్లలకు సంధ్య తల్లి కావాలనుకున్నపుడు ఆ పాపకు నేను తండ్రి కాలేననుకోవడం అన్యాయమని తెలుసు. కాని తరతరాలుగా వొస్తున్న ఆచారం ఆ బాధ్యత తీసుకొమ్మని చెప్పటంలేదు. ఆర్థికంగా తనకు అది పెద్ద సమస్యకాదు, నా యిద్దరి పిల్లలతో సంధ్య కూతురు మూడో కూతురవుతుంది. కాని నా పిల్లలను ప్రేమించినట్టు ఆ పాపను ప్రేమించగలనా?



ఎన్నో యింగ్లీషు నవలలు చదివేసు నేను. ఇదే ప్రోబ్లెమ్ విదేశాల్లో యెంత తేలిగ్గా సాల్వ్‌చేసుకుంటారు ! స్త్రీపురుషు లిద్దరికీ యిష్టమైతే చాలు - పిల్లలు వాళ్ళ కొక సమస్యేకాదు. కొత్తకు చాల తేలిగ్గా యెడ్జస్ట్ అయిపోతారు. అక్కడా ఇక్కడా సాంఘిక పరిస్థితులు ఒక్కలా వుండక పోవొచ్చు. నాలా సతమతమవుతున్న వాళ్ళుండబట్టే యిక్కడ రావాల్సినమార్పు రాలేదేమో!

ఈ విషయం ఆలోచిస్తుంటేనే— "నీ పిల్లలు, నా పిల్లలు కలిసి మన పిల్లలతో ఆడుకుంటున్నారు" అన్న చౌకరకం యింగ్లీష్ జోక్ గుర్తొచ్చింది. ఈ జోక్ యెవరైనా నామీద వేస్తే భరించగలనా ?!

నేను యెంత త్వరపడుతున్నానో సమస్యకు పరిష్కారం అంత దూరం పోతోంది. పది రోజుల క్రిందట రెండ్రోజులుగా సంధ్య ఆఫీసుకు శలవు పెడ్తే చూసొద్దామని సాయంకాలం ఇంటికి వెళ్ళేను. వీధిలో గుమ్మం దగ్గర నిలబడి ఎవరికోసమో ఎదురు చూస్తున్నట్టు నించుంది. నన్ను చూసి రాని నవ్వు తెచ్చి పెట్టుకుని ఆహ్వానించింది. పది లంఖణాలు చేసినట్టుగా వుంది. ఉదయం నుంచీ తల దువ్వుకున్నట్టుగానీ, చీర మార్చుకున్నట్టుగానీలేదు. రాత్రంతానిద్ర లేనట్టు కళ్ళు ఎర్రగా వున్నాయి. ఆమె పరిస్థితి చూస్తే జాలీ, భయమూ కలిగాయి. విషయం చెబుతుంటే మానుతున్న గాయం కెలికినట్టైంది.

"పాపకు మూడ్రోజులనుంచీ జ్వరం. టెంపరేచరు నూటమూడుకు తగ్గడంలేదు. డాక్టరు దగ్గరకు రెండు పూటలా తీసికెళ్ళినా ప్రయోజనం లేకపోతోంది. ఇప్పుడే అరగంటక్రితం శివరామ్‌గారని యెదురింటిలో అద్దెకుంటున్నాయన నన్ను యింటి దగ్గరే వుండమని హాస్పిటల్‌కి పాపను తీసికెళ్ళేరు" అంటూ కళ్ళు తుడుచుకుంది.

ఆమెకు ధైర్యం చెప్పడానికి పైకి యేదో మాట్లాడుతున్నా కూతురి జ్వరానికే అంత కలత చెందుతున్నందుకు నాకు చికాకు కలిగింది. సంధ్య ఆతృత చూస్తుంటే లోపల కోపం పెరిగిపోతోంది కానీ, మనసులోనే అణచుకోవాల్సొచ్చింది రేపు పెళ్ళైంతరువాత యిటువంటి పరిస్థితే వొస్తే నా రియాక్షన్ యెలా వుంటుందో

## స్వాగతం

స్వాగతమ్మీ వసంతమునకూ -
చైత్రమాస వికాసమునకూ !
వెలుగు దారి మధూదయానికి -
తెలుగువారి యుగాదికీ !!

మల్లెపువ్వుల కౌగిలింతల
హాయి మత్తిలు తేటికీ !
మావి లేజిగురాకు విందుల
కూయు కోయిల రేనికీ !!

ఆశలందున నవీనతకూ -
ఆశయమ్ముల పవిత్రతకూ !
సమానతకూ సమైక్యతకూ -
ధరా జనతా పురోగతికీ !!

ఆంధ్రమున సుజీవనము క
ల్పించు సన్మతికీ !
ఆంధ్యముల వారించి కడు దీ
పించు దుర్మతికీ !!

—డాక్టర్ వింజమూరి శివరామరావు

నన్న మీమాంసలో పడింది మనసు.

ఓ అరగంట కూర్చుని ధైర్యం చెప్పి వొచ్చేస్తుంటే రిక్షాలోనుంచి పాపనెత్తుకుని వొక వ్యక్తి దిగాడు. ఒక్క వుదుటునవెళ్ళి పాపనెత్తుకుని డాక్టరేమన్నాడని అడిగింది సంధ్య. ఎదురింటాయనంటే యెవరో ముసలాయన అనుకున్నాను. అతనికి ఓ ముప్పైఏయేళ్ళుంటాయి. నవ్వుతూ భయమేమీ లేదని చెప్పాడని చెప్పాడు. నాకూ్కడ పాపను చూశాక అంత వర్రీ కావల్సింది యేమీ లేదనిపించింది. పాపను లోపలగదిలో పడుకోబెట్టి బయటకువొచ్చి శివరామ్‌ని నాకు పరిచయం చేసింది. మనిషి సన్నగా, పొడుగ్గా వున్నాడు. ఏదో గవర్నమెంటాఫీసులో యు. డీ. సీ.గా పని చేస్తున్నాడట. కర్టెసీగా రెండు మాటలు మాట్లాడి వొచ్చేసేను ఆ రోజు.

ఈ పది రోజులుగా కొత్త పని వొత్తిడి వల్ల సంధ్యగురించి యెక్కువ ఆలోచింత లేకపోయాను. రాత్రిళ్ళు సమస్య ను ముందుంచుకుని కూర్చున్నా చివరకు తల నెప్పి తెచ్చుకోవడం తప్పితే యెటూ ఓ


పుస్తకములు

10 వ తరగతి విద్యార్థులకు శుభవార్త !
మా VJS సిండికేట్ వారి Question Bank Books తయారైనవి. ముఖ్యమైన ప్రశ్నలు, బిట్స్ వుండును.
N. S. రూ. 1.50. P. S. రూ. 1.50
సోషలు రూ. 3.00.
రూ. 6.00లు మనియార్డరు పంపిన వారికి పోస్టులో మా డీలర్ పంపగలరు.
డీలర్ : శ్రీ దుర్గా బుక్ డిపో,
మెయిన్ బజార్, విజయవాడ-1.

కార్టూనిస్టు కండి

కార్టూనిస్టు కాదలచుకొంటే మా 40 రోజుల పోస్టల్ కోర్సులో వెంటనే చేరండి.
వివరాలకు :
ఇనిస్టిట్యూట్ ఆఫ్
కార్టూనింగ్,
విశాఖపట్నం-530 008.



ఆధునిక 17 జువెల్స్ రిస్టువాచ్
రు. 30/- లకే పొందండి
స్విస్ మోడల్, ఆల్ ప్రూఫ్, ఆటోమాటికల్‌గా పరీక్షించబడిన 17 జువెల్స్ విలువైన రిస్టువాచ్‌ను మీరు రు. 180 లకే కొనగలరు. దీనిని మీరు మా సేల్సు ప్రమోషన్ స్కీము క్రింద రు. 30లకే పొందగలరు. హిందీలోగాని, ఇంగ్లీషులోగాని మీ ఆర్డరును పంపి నిజాన్ని పరీక్షించండి. అడ్వాన్సు అవసరంలేదు.
FIJI Electronics (AJW-30)
Nirmal Puri, Delhi-110 024.

నిర్ణయానికి రాలేకపోయాను. ఈ రోజు ఆఫీసులో అడుగు పెట్టేసరికి సంధ్య తన సీటులో పని చేసుకుంటూ కనపడింది. ఆఫీసుకే కళ వొచ్చినట్టు అన్పించింది. మనిషి నీరసంగా వున్నా వెనుకటి కళ మొహంలో కనపడుతోంది. పాపకు జ్వరం పూర్తిగా తగ్గిపోయిందని పిలవగానే వొచ్చి చెప్పింది. ఈ పది రోజులుగా ఎరియర్స్‌లో పడిపోయిన వర్క్ గురించి మాట్లాడిం తరువాత వెళ్ళి పోతూ "ఇక్కడ యిన్వైట్ చేస్తున్నా నని యేమీ అనుకోకండి. సాయంకాలం మా యింటికి టీకి రావాలి. ఒక విషయంలో మీ హెల్ప్ కావాలి. వస్తారుకదూ!" అని నా జవాబుకోసం యెదురు చూడకుండా వెళ్ళిపోయింది.

ఇటీజ్ సర్‌ప్రైజ్ ఫర్ మి! నాలుగైదు సార్లు నా అంతట నేను చనువు తీసుకుని సంధ్య ఇంటికి వెళ్ళడం తప్పితే తనెప్పుడూ నన్ను ఇంటికి పిలవలేదు. అయినా నేను చెయ్యగలిగిన సహాయం ఏముంటుంది? నా మనసులో ఆలోచనలే సంధ్యను కూడా ఆశపెడుతున్నాయా? సస్పెన్సు భరించలేక సాయంకాలం ఎప్పుడవుతుందా అని యెదురు చూస్తుంటే అనుకోకుండా హెడ్డాఫీసునుంచి ట్రంక్ కాల్ రావడంతో రాత్రి యెనిమిదయ్యే వరకూ కుర్చీ సంటిపెట్టుకుని కూర్చోవాల్చొచ్చింది. పని పోగానే హడావిడిగా సంధ్య యింటికి డైరెక్టుగా వెళ్ళేను.

బయట గదిలో శివరామ్ కూర్చుని వున్నాడు. నన్ను రమ్మని పిలిచి శివ రామ్‌నికూడాపిలవడంలో అర్థంలేదనిపించి కాస్త కోపంకూడా వొచ్చింది.

నన్ను చూడగానే "సంధ్యా! మీ మేనేజర్‌గారు వచ్చేరు" అంటూ లోపలకు కేకేశాడు శివరామ్.

లాగిపెట్టి శివరామ్‌ను కొట్టాలన్నంత కోపం వచ్చింది సంధ్యను అలా పిలిచినందుకు.

"ఇప్పటివరకూ మీకోసం ఎదురు చూసి యిక రారేమోనని యిప్పుడే లోపలకు వెళ్ళేను వంట మొదలు పెడదామని నా రిక్వెస్ట్ మన్నించి వచ్చినందుకు మెని థాంక్స్" అంది.

నా ఆలస్యానికి కారణం వివరించేను.

"ఒన్ మినిట్" అని లోపలకువెళ్ళి ఐదు నిముషాల తరువాత ప్లేట్సులో బిస్కట్సు, యాపిల్ ముక్కలు, కెటిల్‌లో టీ తీసికొచ్చి తనూ కూర్చుంది.

## "కాల గమనంలో...."

"పులుపు, వగరు
చేదు, తీపి
కలిపి
బతుకు పళ్ళెరంలో
'ఉగాది' పచ్చడి
నింపుకొంటూనే వున్నారు
ప్రతి యేటా—
కోయిల కూజితాలు
పూల నెత్తావులు
ప్రకృతి సోయగాలు
'వసంతానికి'
తలంబ్రాలు పడుతూనే వున్నాయి—
అందం, ఆనందం
'ఉషా' మందిరాల్లో
నగిషీలు చెక్కుకొంటూనే వున్నాయి-
ఆశను
రెక్కలుగ చేసికొని
ఎగరలేక
ఎగురుతూనే ఉన్నాయి
'ఆకలి' పక్షులు
వెలుగు' పొదిలు వెదుక్కొంటూ-"

—అవనిగడ్డ సూర్యప్రకాష్

శివరామ్ ఏదో పేపరులో తలదూర్చేసేడు.

"ఏంవిటీ! ఏ విషయమూ చెప్పకుండా టీకి పిలిచేరు" అన్నాను నవ్వుతూ.

"ఆ విషయానికే వొస్తున్నా. మీ టైమ్ వేస్ట్ చేయను. ముందు యివి తీసికొండి." అని ప్లేట్సు నా ముందుకు జరిపి కప్పుల్లో టీ పోసి శివరామ్‌కి ఒకటి యిచ్చి తనూ ఒకటి తీసికుంది.

"ఉపోద్ఘాతం యేంవీపుండదు" అంటూ రెండు చేతుల వేళ్ళూ ఒకదానితో వొకటి కాలుచుకుంటూ "నా గురించి మీకు కొంత తెలిసే వుంటుంది. తెలియడానికిమాత్రం యేంవుంది? ఆయన పోయి నాలుగేళ్ళు దాటింది. అన్నయ్యతప్ప మావైపువాళ్ళు యెవరూ లేరనే చెప్పాలి. అతనుకూడా యిప్పుడు స్టేట్స్‌లో వుంటున్నాడు. అత్తవారివైపువా రున్నారు కాని, ఆయన పోయిం తరువాత రాకపోకలు లేవనే చెప్పాలి. ఇక మిగిలింది నాకు పాపా, పాపకు నేనూను.

రోజులు యిలాగే గడచిపోతే ఫరవా లేదు కాని, అలా గడవవని రోజు రోజుకీ నమ్మకం పెరిగిపోతోంది. ఒక ఆడది, అందులోనూ వయసులో వున్నది. దాని బ్రతుకు అది యీడుస్తుంటే ప్రపంచానికి యిష్టం వుండదేమో! నా కోరికలను నేను అణచుకోగలనేమోకానినాకేమైనా అయితే పాప గతేమవుతుందోనన్న భయమొకటి. ఇంతకాలము ఆలోచించింతరువాత మళ్ళీ పెళ్ళి తప్ప మార్గం లేదని తేలింది. మీరు అర్థం చేసికోగల సహృదయులు కాబట్టి, సిగ్గు పక్కనబెట్టి మీకు నిర్భయంగా చెబుతున్నాను. కాని విధవను పెళ్ళిచేసుకోడానికి ఎవరుముందుకొస్తారు. ఒకరిద్దరు నాసంపాదనకు ఆశపడి రాయబారం నడిపించేరు కాని, నే ముందే "నో" అన్నాను. విచిత్రం యేమిటంటే నన్ను "వుంచు" కోడానికి చాలమంది ముందుకొచ్చేరు. మగాళ్ళందరూ అలా వుంటారని నా అభిప్రాయం కాదు. ఒకాయన నన్ను పెళ్ళి చేసుకోడానికి యిష్టపడ్డారు కాని, నా పాపకు తండ్రి కావడానికి యిష్టపడలేదు. అది ఆయన తప్పు అని నేననను. కాని నన్ను కోరుకొనే వ్యక్తి ముందు నా పాపకు తండ్రి కావాలి. తరవాతే నాకు భర్త కావాలి. ఆ కోరిక అసమంజసమేమో, తీరేది కాదేమోనని అప్పుడప్పుడూ అనుకునేదాన్ని. కాని శివరామ్ గారు తీరుతుందన్నారు. నేను కోరుకున్నట్టే నాకంటె ముందు పాపను కూతురు కంటే ఎక్కువగా ప్రేమించేరు. అందుకే మేం తొందరలో రిజిష్టర్ మేరేజ్ చేసికోవాలన్న నిర్ణయానికి వచ్చేం. నామీద మీరు యిన్నాళ్ళూ చూపిన అభిమానాన్నిబట్టి ఈ వార్త మీకు సంతోషాన్ని కలిగిస్తుందనుకుంటున్నాను. మీ సమక్షంలో ఈ పెళ్ళి జరగాలని నా కోరిక. ఏమంటారు శివరామ్‌గారూ!" అంటూ సంధ్య అటు చూసింది.

సంధ్యతో ఏకీభవిస్తున్నట్టు తలాడిస్తూ నావైపు ఆప్యాయంగా చూసి నవ్వేడు శివరామ్.

